
దర్శి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్


అర్ధవీడులో పోటీలు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


బేస్తవారిపేట: ర్యాలీకి హాజరైన డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా, అధికారులు


దొనకొండ: రిబ్బన్ కట్ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అట్టహాసంగా ఆడుదాం.. ఆంధ్రా

● ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

పొదిలి/పొదిలి రూరల్: ఆడుదాం.. ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పొదిలిలో క్రీడాకారుల ర్యాలీని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ డానియేల్ జోషెఫ్, కాలేజీ ప్రిన్సిపాల్ తారావాణి ప్రారంభించారు. జూనియర్ కాలేజీ మైదానంలో పోటీలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేతలు షేక్ నూర్జహాన్, జి.చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, గూడూరి వినోద్, శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు పాల్గొన్నారు. పొదిలి రూరల్ అన్ని సచివాలయాల పరిధిలో క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీలు నిర్వహించారు.

■ **కొనకనమిట్ల:** కొనకనమిట్ల, గొట్లగట్టు, పెదారికట్ల, చినారికట్లలో క్రీడా పోటీలను ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఎంఈఓలు డాంగేషరీఫ్, బి.నరసింహారావు, తహసీల్దార్ షాజిదా ప్రారంభించారు. బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, గరిమిన పెంట సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పి.ప్రసాద్, ఎం.నరసింహారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

■ **తర్లుపాడు:** స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సర్పంచ్ పి.వరాలుతో కలిసి ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ హమీద్, ఎంపీడీఓ నరసింహులు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎం.సుధాకర్, నాయకులు మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ **మార్కాపురం రూరల్:** మండలంలోని కొండేపల్లిలో పోటీలను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చిన్నాన్న కుందురు వెంకటరెడ్డి, ఎంపీటీసీ మల్లారెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ కుందురు బాలమ్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో చదవుకునే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపొందించాలని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కె.ఎస్.పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఆటల పోటీలు ప్రారంభించారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఆదర్శ బీఈడీ కళాశాల ప్రాంగణంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలు ప్రారంభించారు. పట్టణంలోని సూర్యా విద్యానికేతన్ విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ చేశారు. తహసీల్దార్ డి.సీతారామయ్య, నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణ, ఎంపీడీఓ హేమలత, ఎస్ఐ మహేష్, వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, సచివాలయం కన్వీనర్‌లు ఓబులరావు, ఈశ్వరనాయుడు పాల్గొన్నారు.

క్రీడలను వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే అన్నా

గిద్దలూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ ప్రతిభను రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లి మంచి గుర్తింపు సాధించాలని కోరారు. గ్రామ,వార్డు సచివాలయల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగే మొట్టమొదటి కార్యక్రమం అని గుర్తించాలన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

■ **బేస్తవారిపేట:** క్రీడలతో ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడుతుందని వెలిగొండ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా అన్నారు. మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా బేస్తవారిపేటలో ర్యాలీ నిర్వహించారు. ఆడుదాం ఆంధ్రా పోటీలతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయన్నారు. మండలంలోని 16 సచివాలయాల పరిధిలో ఎంపిక చేసిన క్రీడా మైదానాల్లో ఆటల పోటీలు ప్రారంభించారు. తహసీల్దార్ డీవీబీ వరకుమార్, ఎంపీడీఓ పార్వతి, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా పాల్గొన్నారు.

■ **పుల్లలచెరువు:** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను వెలికితీద్దాం..అని మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ కందుల వెంకటయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు వాగ్యానాయక్, మండల ఉపాధ్యక్షుడు రాములు, తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, ఈవోఆర్డీ శరత్‌బాబు, ఎంఈవో ఇందిరాప్రసాద్, నాయకులు రఘు, శ్రీనివాసరెడ్డి, కాశయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

■ **దొనకొండ:** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా స్థానిక జెడ్పీ పాఠశాలలో మంగళవారం క్రికెట్ పోటీలను డీపీఓ, మండల ప్రత్యేకాధికారి జీవీ నారాయణరెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్, తహసీల్దార్ సువర్ణ, ఎంఈఓ ఎస్.సాంబశివరావు ప్రారంభించారు. తొలుత డీపీఓ నారాయణరెడ్డి బ్యాటింగ్ చేయగా తహసీల్దార్ సువర్ణ బౌలింగ్ చేశారు. కో ఆప్షన్ సభ్యుడు షేక్ గఫార్, కార్యదర్శి కృష్ణమూర్తి, వీఆర్‌ఓలు హరినారాయణ, ఐలూరి పిచ్చిరెడ్డి, పీఈటీ కె.నరసింహారావు పాల్గొన్నారు.

■ **పెద్దారవీడు:** శరీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని డ్వామా పీడీ శీనారెడ్డి అన్నారు. మండల కేంద్రం పెద్దారవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్యతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, ఏఓ బుజ్జిబాయి, వీఆర్వో బాషా, హెచ్‌ఎం కనకదుర్గ, పీఈటీ దామోదరరెడ్డి, నాయకులు కాసు వెంకటరెడ్డి, గొట్టం వేణుగోపాలరెడ్డి, వేశపోగు ప్రసాద్, గ్రామ సచివాలయ కన్వీనర్లు పొందుగుల సుబ్బారెడ్డి, గోగులముడి శివారెడ్డి, స్కూల్ చైర్మన్ లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

టాలెంట్ వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా: ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: క్రీడాకారుల్లో టాలెంట్‌ను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించారని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 300 మీటర్ల జాతీయ పతాకంతో రెవెన్యూ కార్యాయం నుంచి పొదిలి రోడ్డు మీదుగా జూనియర్ కళాశాల గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్ క్రీడలు ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎస్‌వీఎల్ హనుమంతరావు, డీటీ రవి శంకర్, ఎంపీపీ సుధాఅచ్చయ్య, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ యవజన విభాగం జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్‌లు ఎదురు కోటిరెడ్డి, బత్తినేని వెంకటేశ్వర్లు, మేడికొండ జయంతి, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, వీసీ రెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, బాబూరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లు గంజి వెంకటేశ్వరరెడ్డి, ఖాశీం బ్రదర్స్ పాల్గొన్నారు.

■ **కురిచేడు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం స్థానిక వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది. క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించి అనంతరం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. వాలీబాల్ క్రీడను జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, ఎంపీడీఓ కుసుమకుమారిలు ప్రారంభించారు. తహసీల్దార్ ఎం.జ్వాలానరసింహం, ఈఓఆర్డీ ఆర్‌వీఎస్ ప్రసాదరావు, మండల విద్యాశాఖాధికారి సుబ్బారావు, మాజీ సర్పంచ్ ఆవుల వెంకటరెడ్డి, సర్పంచ్ కేనపల్లి కృష్ణయ్య, జేఏసీ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, దాసరి రమేష్ పాల్గొన్నారు.

■ **పెద్దదోర్నాల:** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా ముఖ్య ఉద్దేశమని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి జగన్నాథరావు పేర్కొన్నారు. మండల పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆయన మంగళవారం ప్రారంభించారు. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి, సర్పంచ్ చిత్తూరి హారిక, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు వహాబ్‌ఖాన్, యవజన విభాగం మండల అధ్యక్షుడు గొల్మారు రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ వేణుగోపాలరావు, ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, ఎంఈఓ మస్తాన్ నాయక్, మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్‌లు పి.రామానాయక్, సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొని క్రీడాకారులతో 2కె రన్ నిర్వహించారు. అనంతరం గెలపొందిన వారికి బహుమతులు అందజేశారు.

■ **అర్థవీడు (కంభం):** మండలంలోని అర్ధవీడు గురుకుల పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీపీ మేడూరి వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మోహిద్దీన్‌పురంలో జరిగిన పోటీలను పార్టీ అధ్యక్షుడు పోతిరెడ్డి ప్రారంభించారు. ఎస్‌డీసీ రామసుబ్బయ్య, ఎంపీడీఓ మస్తాన్‌వలి, తహసీల్దార్ అత్తార్ నాయబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

■ **ముండ్లమూరు:** ఆడుదాం..ఆంధ్రా ఆటల పోటీలతో గ్రామీణ ప్రాంత యువతలో ఆనందం వచ్చిందని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని పసుపుగల్లు సచివాలయం వద్ద మంగళవారం ఆడుదాం..ఆంధ్రా ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. మారెళ్ల సచివాలయంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రికెట్ ఆడి యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ బి.శంకరరావు, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

■ **త్రిపురాంతకం:** ఆడుదాం ఆంధ్రా ద్వార గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. తహసీల్దార్ వి.కిరణ్, ఎంపీడీఓ సాంబశివరావు, ఎంఈఓలు కె.తులసి మల్లికార్జున నాయక్, టి.రాజశేఖరరెడ్డి, ఆర్ఐ ముకుందహరి, ఈఓఆర్డీ మురళీమోహన్, ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, దూపాడులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ శార పాల్గొన్నారు.

■ **యర్రగొండపాలెం:** ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వద్దకు వెళ్లి వివిధ పోటీలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివాచారి, మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సర్పంచ్ అరుణాబాయి, ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్, ఎస్ఐ రాజేష్, ఈఓఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి, ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లూనాయక్ పాల్గొన్నారు.

■ **తాళ్లూరు (ముండ్లమూరు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం..ఆంధ్రా ఆటల పోటీలు గ్రామీణ ప్రాంత యువతలో ఉత్సాహాన్ని నింపుతోందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రం తాళ్లూరు హైస్కూల్లో మంగళవారం ఆడుదాం..ఆంధ్రా ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ యుగకీర్తి, ఎస్ఐ వైవీ రమణయ్య, కో ఆప్షన్ సభ్యుడు కరిముల్లా, సొసైటీ అధ్యక్షుడు యాడిక యలమందారెడ్డి, ఎంఈఓ సుబ్బయ్య, కటకంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

■ **కంభం:** ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడమైదానంలో కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు. జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, సర్పంచులు బోదయ్య, బత్తుల తిరుపాలమ్మ, ఎంపీడీఓ ప్రసాద్ బాబు, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, జిల్లా విద్యార్థి విభాగం జాయింట్ సెక్రటరీ ఏశపోగు మధు, జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రటరీ గురుమూర్తి, వైస్ ఎంపీపీ రామ్మూర్తి, కో ఆప్షన్ సలీం, ఎంఈఓ మాల్యాద్రి పాల్గొన్నారు.

■ **కొమరోలు:** గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు తెలిపారు. మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించగా కొమరోలులో జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొమరోలులోని గ్రామ సచివాలయం నుంచి చెక్‌పోస్టు వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.


కురిచేడు: క్రీడాసామగ్రి పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు


పెద్దారవీడు: బ్యాట్ అందిస్తున్న పీడీ శీనారెడ్డి, ఎంపీపీ బెజవాడ


గిద్దలూరు: క్రికెట్ ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మి


తాళ్లూరు: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, అధికారులు


కొండేపల్లిలో క్రీడా కిట్లు అందిస్తున్న వెంకటరెడ్డి


యర్రగొండపాలెం: ర్యాలీకి హాజరైన నాయకులు, అధికారులు


చినారికట్లలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ


పెద్దదోర్నాల: విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి


తర్లుపాడులో క్రీడా జ్యోతితో ఎంపీపీ, అధికారులు


త్రిపురాంతకంలో..


ముండ్లమూరు: కిట్లు అందజేస్తున్న సుబ్బారెడ్డి


కొమరోలు: ర్యాలీని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ వెంకటనాయుడు


పొదిలిలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, నాయకులు

మార్కాపురాన్ని పరిశుభ్రంగా ఉంచండి

● మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సూచన

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని రాష్ట్ర పురపాలక, మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సూచించారు. మంగళవారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కటి రూ.30 లక్షలతో మంజూరైన మూడు సెప్టిక్ ట్యాంకులను లబ్ధిదారులకు అందించారు. మంత్రి మాట్లాడుతూ.. పారిశుధ్య విషయంలో ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కమిషనర్ గిరికుమార్, మార్కాపురం, తర్లుపాడు ఎంపీపీలు అరుణా, భూలక్ష్మి, పార్టీ ప్రచార కార్యదర్శి మయూరి ఖాశీం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

అసైన్డ్ హక్కుల కల్పనలో స్పష్టత ఉండాలి

తర్లుపాడు: అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించే విషయంలో రెవెన్యూ యంత్రాంగం స్పష్టంగా ఉండాలని సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా పేర్కొన్నారు. మంగళవారం తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులు అందుబాటులో లేవనే కారణంతో అసైన్డ్ రైతులకు యాజమాన్య హక్కులను నిరాకరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్‌కలెక్టర్‌కు తహసీల్దార్ అబ్దుల్ హమీద్, డీటీ ఖలీల్ స్వాగతం పలికారు. ముందుగా జేసీ శ్రీనివాసులుతో కలిసి స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్రా పోటీలను సబ్ కలెక్టర్ పర్యవేక్షించారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన వైఎస్సార్ సీపీ నేతలు

మార్కాపురం టౌన్: మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను మంగళవారం రాత్రి ఆయన చాంబర్‌లో వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, ఎస్సీవీకే నిలయం అధ్యక్షుడు డాక్టర్ ఇమ్మడి బాలసుబ్బారావు, కమిటీ సభ్యులు, పత్తి రవిచంద్ర, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు.

కబడ్డీ క్రీడాకారులకు అభినందనలు

కొనకనమిట్ల: బాపట్ల జిల్లా చినగంజాం మండలం సంతరావూరులో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో గొట్లగట్టు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. హెచ్‌ఎం విజయలక్ష్మి, పాఠశాల పీడీ ఎం.బాల గురవయ్య మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు సీహెచ్ మహేశ్వరి, ఎం.శ్రీలత, ఆర్.కల్పన ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. రగ్బీ పోటీల్లోనూ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని చెప్పారు.

బీవీఎస్ఆర్ భ్రమర వెంచర్‌ను ప్రారంభించిన బూచేపల్లి


బ్రోచర్ విడుదల చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి, గరటయ్య

దర్శి: పట్టణంలోని పొదిలి రోడ్డులో బూచేపల్లి నివాసం వద్ద బీవీఎస్ఆర్ భ్రమర వెంచర్‌ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్యలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బ్రోచర్ విడుదల చేశారు. క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. వెంకాయమ్మ మాట్లాడుతూ దర్శి పట్టణంలో అన్నీ హంగులతో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ వేయడం శుభపరిణామం అన్నారు. హైదరాబద్, బెంగలూరు వంటి మహానగరాల్లో ఉండే అన్నీ హంగులతో ఈ వెంచర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎండీ అండ్ చైర్మన్ గల్లా రామచంద్రరావును వెంకాయమ్మ అభినందించారు.

భక్తులకు అన్నదానం

గిద్దలూరు రూరల్: అవదూత కాశినాయన ఆరాధన మహోత్సవాల సందర్భంగా మండలంలోని ముండ్లపాడురోడ్డు కాశినాయన ఆలయంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

మార్కాపురం: దివతంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరిచిపోలేని మహానేత అని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మార్కాపురం పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన వైఎస్సార్.. వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నగేష్, సిరాజ్, కొత్త కృష్ణ, రోజ్‌లిడియా, చాటికొండ చంద్రశేఖర్, వార్డు ఇన్‌చార్జి ఉత్తమ్‌కుమార్, షెక్షావలి, పార్టీ ప్రధాన కార్యదర్శులు పత్తి రవిచంద్ర, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో హోమియో వైద్య శిబిరం

బేస్తవారిపేట: మండలంలోని చింతలపాలెంలో భద్రాచలం కల్వరి హోమియో క్లీనిక్, చింతలపాలెం క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. హోమియో డాక్టర్లు కేఏఎం వినయ్, ఎస్. సుమ కిరణ్, ఎస్.కెజియా కిరణ్‌లు 135 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ దానమ్మ పాల్గొన్నారు.

వైభవంగా కాశినాయన ఆరాధన

పెద్దారవీడు: మండలంలోని దేవరాజుగట్టు సమీపంలో వెలసిన సమర్థ సద్గురు శ్రీ కాశినాయన 28వ ఆరాధన మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయాన్ని విద్యుద్దీపాలు, పూలమాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు బీవీ దత్తయ్య ఆధ్వర్యంలో స్వామి వారికి సుప్రభాతసేవ చేశారు. భక్తుల కోసం తోకపల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి భక్తమండలి వారిచే భక్తి పాటల భజన, సాయంత్రం కోలాట ప్రదర్శన, కోడి శ్రీరామమూర్తి ఆరోగ్య క్రీడాభివృద్ధి సంస్థ వారిచే కర్రసాము ప్రదర్శన, రాత్రి శ్రీభక్త చింతామణి పూర్తి నాటకం ప్రదర్శించారు.

అందరినీ ప్రేమించడమే సాయితత్వం

మార్కాపురం: సమాజంలో ప్రతి ఒక్కరినీ ప్రేమించడం, అన్ని జీవుల్లో భగవంతుడిని చూడడమే సాయితత్వమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సాయి ఉపాసకులు మైనంపాటి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం నెహ్రూబజారులోని సాయిబాబా మందిరంలో ప్రవచనం చేశారు. మందిర కార్యదర్శి గోపాలుని హరిహరరావు ఆధ్వర్యంలో ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. మంగళవారం దత్తజయంతిని పురస్కరించుకుని బాబా మందిరంలో 108 మంది మహిళా భక్తులతో కలశపూజ చేశారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం

పొదిలి: రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు గెలిపించడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆ పార్టీ పొదిలి పట్టణ కన్వీనర్ నూర్జహాన్ కోరారు. సోమవారం రాత్రి పందిటి రవీంద్రబాబు, ప్రకాశ్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో నూర్జహాన్, మస్తాన్‌వలి దంపతులను ఘనంగా సన్మానించారు. పార్టీ జిల్లా కార్యవర్గానికి ఎంపికైన పందిటి రవీంద్రబాబు మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగను ఉత్సాహంగా నిర్వహించుకోవడానికి నూర్జహాన్ సహకారం అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రకాశ్ నగర్ నూర్జహాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

దర్శి: మండలలలోని లంకోజనపల్లి శివారు ప్రాంతంలో ఓ నివాస కట్టడంలో పేకాడుతున్న ఐదుగురు జూదరులను ఎస్ఐ రామకృష్ణ అరెస్ట్ చేశారు. వారి వద్ద ఉన్న రూ.9,810లు స్వాధీనం చేసుకున్నారు. వారిని దర్శి కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు.

దొనకొండ: స్థానిక అడ్డ రోడ్డులోని విజయాంజనేయ లాడ్జిలో పేకాట ఆడుతున్న 8 మందిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ సైదుబాబు తెలిపారు. అందిన సమాచారం మేరకు లాడ్జిపై దాడి చేసి వారి నుంచి రూ.22 వేలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి బుధవారం దర్శి సబ్ కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్ఐ చెప్పారు.

జై జవాన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రాచర్ల రోడ్డు మానసిక వికలాంగుల పాఠశాల ఆవరణలో మంగళవారం స్థానిక మాజీ సైనికులు, ఆర్మీ ఉద్యోగులు కలిసి జై జవాన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న బీఏన్‌రెడ్డి, జాకీర్ హుస్సేన్‌ల ప్రోత్సాహంతో జై జవాన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్నట్లు మాజీ సైనికుల సంఘ నాయకులు అంకన్న తెలిపారు. జవాన్లలో ఐక్యత పెంపొందించేందుకు ఈ క్యాలెండర్ ఆవిష్కరణ దోహదపడుతుందన్నారు. మాజీ సైనికుల సంఘ నాయకులు రాధామోహన్, వేణుగోపాల్, దేవసాయం, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ నారాయణరెడ్డి, గురువారెడ్డి పాల్గొన్నారు.

నేడు మార్కండేశ్వరుని ఉత్తరద్వార దర్శనం

మార్కాపురం టౌన్: మార్గశిరమాసం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మార్కండేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేసినట్లు ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ కేశవశర్మ తెలిపారు. వైకుంఠ ఏకాదశి తరువాత వచ్చే మొదటి నెల ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మహాశివుని ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

వంగవీటి రంగాకు ఘన నివాళి

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని తూర్పుగంగవరంలో కాపు జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం దివంగత నేత వంగవీటి మోహనరంగా వర్ధంతి నిర్వహించారు. కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడిన మహానేత మోహనరంగా అని, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం రాంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపు నాయకులు మారాబత్తుల సుజాత పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యావసరాల పంపిణీ

కంభం: వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతిని పురస్కరించుకొని శ్రీ కృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 12 మంది వికలాంగులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాసులపాండు, చక్రపాణి, పులి శ్రీనివాస ప్రసాద్, అర్ధవీడు ఎంపీపీ వెంకట్రావు పాల్గొన్నారు.